''రేపట్నుంచి నేను కాఫీ తాగను...'' అన్నాడు సంగమేశ్వర రావు కాఫీగ్లాసు క్రింద పెడుతూ.

''ఏం?'' అంది ఆశ్చర్యంగా రాజ్యలక్ష్మి.

''ఏం లేదు...కాఫీ తాగడం అన్నది చెడ్డ అలవాటే గదా!... ఆ అలవాటు ఎందుకు మానుకోకూడదూ అన్పించింది...'' అన్నాడు.

భర్త వంక విచిత్రంగా చూసి—

''కాఫీ రోజుకి అయిదారు సార్లు తాగే మీరు ఇంత త్వరగా అలవాటు మానగలరా?''

''నాకు మనోబలం ఎక్కువ...'' అన్నాడు.

కాబోలు అనుకుంది... ఆమెకు భర్త గురించి

## మీ అలవాట్లు ఎలా మానిపించాలో నాకు బాగా తెలుసు!



పూర్తిగా తెలియదు... ఎందుకంటే ఆమె కాపురానికి వచ్చి రెండు రోజులే అయ్యింది.

''నేను మాత్రం మానుకోలేను...''అంది.

''నువ్వు తాగు...'' అన్నాడు.

ఆ మర్నాటి నుంచీ నిజంగానే కాఫీ మానేశాడు.భర్తకుగల మనోబలానికి సంతోషించింది. అతన్ని పొగిడింది.

గర్వంగా ఇరుగుపొరుగువాళ్లతో చెప్పుకుంది ఈ విషయం రాజ్యలక్ష్మి.

రెండు రోజుల తర్వాత—

''అన్నయ్యగారు ఆఫీసులో కాఫీ తాగుతున్నారట... మా వారు చెప్పారు...'' అంది పక్కింటావిడ.

భర్తను అడిగింది.

''అదా!... ఒక రోజు ఎవరో బలవంతం చేస్తే తాగాను... అంతే... కాఫీ మానేసినట్లే...'' అన్నాడు.

మరొక నెల రోజుల తర్వాత రాజ్యలక్ష్మి తమ్ముడు జగన్నాధం వచ్చాడు. అతనికి కాఫీ తాగే అలవాటు లేదు.

ఒక రోజు ఉదయం లేచి కడుపు పట్టుకుని మూలిగాడు జగన్నాధం.

''కడుపులో తిప్పుతోంది... ఒక వాంతి అయితే బాగుండు నని పిస్తోంది...'' అన్నాడు.

సంగమేశ్వరరావు బావమరిది దగ్గరకు వెళ్లి నెమ్మదిగా అన్నాడు—

''మీ అక్కను ఒక కప్పు కాఫీ ఇయ్యమని అడుగు... అది తాగు... పని జరుగు తుంది...''

''కాఫీ నాకు అలవాటు లేదు బావ గారూ!...'' అన్నాడు జగన్నాధం.

''మందు అనుకుని తాగవోయ్...'' సలహా ఇచ్చాడు.

రాజ్యలక్ష్మి చేత కాఫీ చేయించుకుని బలవంతంగా తాగాడు జగన్నాధం.

ఆ తర్వాత అతని కడుపులో గందరగోళం ప్రారంభం అయ్యింది. మరో అరగంట కల్లా భళ్లున వాంతి అయ్యింది.ఆ తర్వాత జగన్నాధంకి హాయిగా వుంది.

''ఎలా వుందోయ్ ఇప్పుడు?'' అడిగేడు.

''థాంక్స్ సార్... మీరు చెప్పినట్లే జరిగింది...'' అన్నాడు జగన్నాధం.

సంగమేశ్వరరావు జగన్నాధం చెవిలో రహస్యం చెప్పాడు—

''ఆ కాఫీ తాగితే వాంతి రావడం ఖాయం అని తెలుసు... అందుకే ఇంట్లో కాఫీ తాగడం మానేశాను... కాఫీ పూర్తిగా మానేశానని అబద్ధం చెప్పాను మీ అక్కతో... బయట మాత్రం కాఫీ తాగుతాను... చాలా రుచికరంగా వుం టుంది. కనుకే ఈ కాఫీ తాగను... నాక్కూడా వాంతులు రావూ?''

''ఇందుకా మీరు కాఫీ ఇంట్లో తాగడం మానింది?'' అడిగేడు జగన్నాధం.

—పాలకూర సీతాలత

## కాలమ్ దాటని కథ

దొరగారు సాయంకాలం టూర్ వెళతారు. ఈసారి పెద్దటూరు. వారం రోజులు. తను లేని సమయంలో ఏవి పనులు అర్జంటుగా వెయ్యాల్సినవి వున్నాయో పెదబాబుతో ఫోనులో మాట్లాడారు. దొరగారు లేని సమయంలో పగలు, ఒకరు రాత్రి ఒకరు బంట్రోతులు వారి బంగళా కాపలాకి వెళ్ళాలి. నాజిర్ (ఆఫీసర్ల సదుపాయాలు చూసే గుమస్తా) వెళ్ళి ఇంటికి కావల్సిన సామాన్లు తెచ్చి పెట్టాలి. దొరగారు బయలుదేరారని ఫోను చేశారు నాజిర్ బంగళానుంచి పెదబాబుకి. మరి కాస్సేపటికే మళ్ళీ ఫోను వచ్చింది. దొరగారి బంగళానుంచి నాజిర్ మాట్లాడుతున్నాడు. 'దొరసానమ్మగారు తెలివితప్పి పడిపోయారు. డాక్టర్ని తీసుకుని వేగంగా రండి' అని. పెదబాబు వెంటనే డాక్టరుకి ఫోను చేసి తాను బయలుదేరాడు.

బయట వరండాలో గోవిందు మహారాజా వృద్ధుడు

### అపథ్యం



కనిపించాడు. దొరగారి పాత ఫర్నిచర్ మరమత్తుకి కొత్తగా ఇంకేమయినా చేసి పెట్టడానికి నియమించబడ్డ కార్పెంటరు 'ఏమయింది గోవిందూ అమ్మగార్కి' అని అడిగాడు పెదబాబు.

'అపథ్యం అయిపోయింది సార్' అన్నాడు.

'అపథ్యమా? ఆలశ్యంగా తిన్నారా? అధికంగా తిన్నారా? తినకూడనిదేమన్నా తిన్నారా?' అని అడిగాడు పెదబాబు.

'ఆలశ్యంగా తింటారు. అధికంగా తింటారు. అది వాళ్ళకి మామూలే బాబు. తినకూడనిది తినలేదు కాని వెయ్యకూడని పని చేశారు. దొరగారు వారం రోజులు దాకా రారని దొరసానమ్మగారు వారి అవసరం ఇప్పుడే తీర్చేసుకున్నారు. భోజనం చేసి గంట సేపయినా గడువు లేదు అదేనండి 'అపథ్యం' అన్నాడు గోవిందు.

'ఇంతలో డాక్టరు వచ్చారు. అమ్మగార్ని పరీక్ష చేశారు. మందులు ఒక లిస్టు రాశారు. టానిక్కులు, హార్లిక్స్ తాగాలన్నాడు. వారం రోజులు కంప్లీట్ రెస్టు కావాలి' అన్నాడు. ఆ మాట గోవిందు చెప్పాడు. పెదబాబు వారంరోజులు రెస్టు. అదేనండి మందు అపథ్యానికి' అన్నాడు గోవిందు.

—బి.వి.రమణ